మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# విద్యతోనే మహిళా సాధికారత, సామాజిక న్యాయం

**నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



సరోజిని నాయుడు జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్

**నారాయణపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** విద్య ద్వారానే మహిళా సాధికారత, సామాజిక న్యాయం సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయ మీటింగ్ హాల్‌లో జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజిని నాయుడు జయంతిని ఘనంగా నిర్వహించారు. మహిళలకు విద్య జ్ఞానం, ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని అందిస్తుందని కలెక్టర్ అన్నారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తూ, సామాజిక వివక్ష, బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సరోజిని నాయుడు మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళలు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. విద్య, సమాన అవకాశాలు, ఉపాధి, రాజకీయ నిర్ణయాధికారంలో భాగస్వామ్యం ద్వారానే మహిళలు నిజమైన అభివృద్ధి, వ్యక్తిగత స్వేచ్ఛ సాధించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ మండలి చైర్మన్ అశోక్ శ్యామల, డీపీఆరో రషీద్, అధికారి బాల్ రాజ్, సీడీపీఓలు వెంకటమ్మ, రోజా, పార్వతి, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

# గిరిజన బాలికల గురుకుల పాఠశాల తనిఖీ

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** అచ్చంపేట మండల పరిధిలోని ఐనోల్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలను మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేసి, వసతులు, భోజన నాణ్యత, మరియు పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆరా తీసి, నాణ్యమైన విద్యను, పౌష్టికాహారాన్ని అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కిచెన్ షెడ్, కూరగాయలు, బియ్యం, పప్పులు, ఇతర సామగ్రిని పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో మెనూ ప్రకారం వంటలు చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. వంట విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పదవ తరగతిలో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా బాలికలను సంసిద్ధం చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని కోరారు. విద్యాతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రతి విద్యార్థిని తప్పనిసరిగా విద్యావంతురాలు కావాలని, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని కలెక్టర్ ఈసందర్భంగా విద్యార్థినులకు సూచించారు. తరగతి గదిలో విద్యార్థుల గణిత, ఆంగ్ల సామర్థ్యాలను కలెక్టర్ పరిశీలించారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

# బ్యాంకులు లక్ష్యాలు చేరాలి

**ఆహార ప్రాసెసింగ్ రంగానికి ప్రాధాన్యం:**

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణ పేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు నిర్దేశిత రుణ లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వీసీ హాల్‌లో డీసీసీ సమావేశం నిర్వహించగా, కలెక్టర్ చైర్మన్‌గా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కన్వీనర్‌గా వ్యవహరించారు 2025-26 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 25తో ముగిసిన త్రైమాసికానికి రూ.4204.49 కోట్ల వార్షిక ప్రణాళికకు గాను రూ.2431.39 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని, ఇది 57.83 శాతంగా నమోదైందని తెలిపారు. ఎంఎస్ఎంఈ విభాగంలో రూ.310.30 కోట్ల లక్ష్యానికి గాను రూ.144.77 కోట్లు 46.65 మంజూరు కాగా, ప్రాధాన్యతా రంగానికి కేటాయించిన రూ.3833.48 కోట్లలో రూ.1938.71 కోట్లు 50.57 విడుదలైనట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన కింద రూ.20 ప్రీమియంతో ప్రమాద భీమా, ఇతర భీమా పథకాల ద్వారా -మిగతా4లో..



గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

# ధూల్ పేట నుంచి తీసుకొచ్చి జడ్చర్లలో విక్రయించి..

**పట్టుబడ్డ గంజాయి ముఠా నిందితులను కోర్టులో**

**హాజరు పరిచిన పోలీసులు**

**జడ్చర్ల, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** హైదరాబాద్ దూల్పేట ప్రాంతం నుంచి గంజాయి తీసుకొచ్చి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి జడ్చర్లలో విక్రయిస్తున్న ముఠా గుట్టును జడ్చర్ల ఎక్సైజ్‌శాఖ పోలీసులు రట్టు చేశారు. జడ్చర్ల పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీ రెస్టార్ హోటల్ వెనకాల ఓఇంట్లో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారంతో ఎక్సైజ్‌శాఖఅధికారులు దాడులు నిర్వహించారు. ఇంట్లో 215 గ్రాముల ఎండు గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీన పర్చుకున్నారు. గంజాయిని విక్రయిస్తున్న కే.కుమార్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసారు. అనంతరం వ్యక్తిని విచారించగా గంజాయిని ధూల్పేట్ నుంచి తీసుకొచ్చి 5గ్రాముల ప్యాకెట్లు ను తయారు చేసి ఒక్కో ప్యాకెట్ ను రూ.500లకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు. ఈ దాడులలో ఎస్ఐ కార్తిక్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు మురళీమోహన్, సి.అనిల్, బి.సిద్ధా పాల్గొన్నారు.

## ఆన్లైన్లో గుడ్డు...

# ఆఫ్‌లైన్లో బిస్కెట్..





- మధ్యాహ్న భోజనంలో పాటించని మెనూ
- ఉన్నతాధికారుల అలసత్వమే కారణమని విమర్శలు
- పౌష్టికాహారం అందించాలని తల్లిదండ్రుల డిమాండ్

**మాగనూర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం చెప్పుకోడానికే తప్ప అమలు కావడం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మాగనూర్ మండలంలోని కొల్పూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టలేని పరిస్థితి నెలకొంది. సోమవారం పిల్లలు గుడ్లు తింటలేరని రెండు నెలలుగా గుడ్లకు బదులుగా బిస్కెట్ ఇస్తున్నట్లు హెడ్మాస్టర్ చెబుతున్నారు. గ్రామాలలో అక్షరాస్యత తక్కువ కనుక విద్యార్థుల తల్లిదండ్రులను పిల్లలు సోమవారం గుడ్డు తినే విధంగా అవగాహన కల్పించి అమలు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు వారానికి మూడుసార్లు సోమ, బుధ, శుక్ర వారాలు మధ్యాహ్న భోజనంలో గుడ్డు పెట్టాల్సి ఉండగా బుధ, శుక్ర వారాల్లో మాత్రమే గుడ్లు పెడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. సోమవారం మెనూలో లేని బిస్కెట్ ప్యాకెట్లను పిల్లలకు ఇస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇష్టం వచ్చిన పదార్థాలను మధ్యాహ్న భోజనంలో ఇస్తున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులల్లో మాత్రం సోమవారం గుడ్డు పెట్టినట్టుగానే పాఠశాలలో నమోదు కావడం గమనార్హం.

**ఆన్లైన్లో గుడ్డు... స్కూల్లో బిస్కెట్..**

ప్రతిరోజు ఉపాధ్యాయులు విద్యార్థుల అటెండెన్స్ అనంతరం మధ్యాహ్న భోజనం చేసిన విద్యార్థుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉంటుంది. అయితే సోమవారం గుడ్డు పెట్టినట్టుగా హెడ్మాస్టర్లు ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నారు. కానీ దానికి భిన్నంగా ఆరోజు కొన్ని పాఠశాలల్లో బిస్కెట్లు ఇస్తున్నారని, గుడ్డు పెట్టకపోయినా గుడ్డు పెట్టినట్టు బిల్లు ఆన్లైన్లో చేయడంతో పాటు, పాఠశాల రికార్డులలో ఉంటున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లే విద్యార్థుల పట్ల నిరక్ష్యం చేస్తున్నారని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పౌష్టికాహారం అందించండి...**

మాగనూర్ మండలంలో మెజారిటీ ప్రభుత్వ పాఠశాలలల్లో సోమవారం గుడ్డు పెట్టడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటివరకు అన్ని పాఠశాలల్లో మెను ప్రకారమే పెడుతున్నామని అధికారులు బిల్లులు చేయడం అనుమానాలకు తావిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. అధికారులు తక్షణ చర్యగా బడులపై నిఘా ఉంచి మధ్యాహ్న భోజనంలో మెనూ అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**మెను ప్రకారం భోజనం పెట్టండి...**

మాగనూర్ మండలంలోని కొల్పూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో నా కుమారులు శ్రీ మను, సాహు మహారాజ్ 5,2 వ తరగతి చదువుతున్నారు. సోమవారం మధ్యాహ్న భోజనంలో గుడ్డు పెట్టడం లేదు. ప్రభుత్వ మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అందే విధంగా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలి.

కె.వి నరసింహ, తండ్రి, కొల్పూర్ గ్రామం

**పేరెంట్స్ సూచనలతోనే...**

రెండు నెలలుగా సోమవారం రోజు మాపాఠశాలలో గుడ్డు పెట్టని విషయం వాస్తవం. అందుకు బదులుగా బిస్కెట్ ప్యాకెట్ అందిస్తున్నాం. పేరెంట్స్ అభిప్రాయం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నాం.

తిమ్మన్న, హెడ్మాస్టర్ కొల్పూర్

# ట్రైనీ కలెక్టర్ల సందర్శన

**మహబూబ్‌నగర్‌ను విజిట్ చేసిన గ్రూప్-1 ట్రైనీ అధికారుల బృందం**



జిల్లా కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ కలెక్టర్ల బృందం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 17 ప్రభాత వార్త:** ఎంసిహెచ్ ఆర్‌డి లో శిక్షణ పొందుతున్న 60 మంది గ్రూప్-1 ట్రైనీ అధికారులు బృందం రెండు రోజుల ( ఫిబ్రవరి 17, 18) క్షేత్రస్థాయి పర్యటనా శిక్షణ నిమిత్తం మంగళ వారం మహబూబ్‌నగర్‌కు చేరుకున్నారు. ఈశిక్షణా కార్యక్రమంలో భాగంగా గ్రామాలను సందర్శించి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను, గ్రామాల ప్రగతిని తెలుసుకోనున్నారు. తొలుత గ్రూప్1 అధికారుల శిక్షణా బృందం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయిని కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ట్రైనీ అధికారులను స్వాగతిస్తూ వారిని పరిచయం చేసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, భౌగోళిక, జనాభా వివరాలను వారికి వివరించారు. వలస కూలీలకు ప్రసిద్ధి చెందిన మహబూబ్‌నగర్ జిల్లా గత కొన్నేళ్లలో సాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, పరిశ్రమల రంగాల్లో మంచి అభివృద్ధి సాధించిందన్నారు. జిల్లా గత కొంతకాలంగా విద్యా, వైద్యరంగాల్లో అతి వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, న్యాయశాఖలతో పాటు ఇతర కోర్సులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో ఐఐఐటి ఏర్పడిందని, దీనికి ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఐఐఐటి విద్యా సంస్థ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. దీనితోపాటు జిల్లాలో అనేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందిస్తున్నామని, ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరుగుతున్నాయని, ఇది మంచి సంకేతమన్నారు. జిల్లాలో ఒక ప్రభుత్వమెడికల్ కళాశాల, ఒక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అంది స్తున్నాయి, దీనితో పాటు త్వరలో ఒక 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా ప్రజలకు అత్యుత్తమ ఆధునిక వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో రానుందన్నారు. శాంతి భద్రతల పరంగా చూసుకుంటే జిల్లాలో ప్రజలు మతసామరస్యంతో ప్రశాంతంగా ఉంటారని తెలిపారు. పోలీస్ వ్యవస్థ కట్టుదిట్టంగా శాంతిభద్రతలను కాపాడేందుకు అనునిత్యం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ అధికారులకు కలెక్టర్ సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ప్రజల సేవ కొరకై ఉన్నదన్నారు. మీరు ప్రజల సేవకులుగా భావించాలి, అధికారులుగా కాదు" అని సూచించారు. సమాజంలోని పేదలు , బల హీన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సలహా ఇచ్చారు. శిక్షణ సమయంలో కొత్త విషయాలు నేర్చుకుంటూ సమాజం పట్ల పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ట్రైనీ అధికారులు గ్రామాల సందర్శన శిక్షణ కార్యక్రమంలో భాగంగా గండీడ్, నవాబ్ పేట్, చిన్నచింత కుంట, అడ్డాకల్, కౌకుంట్ల మండలాల్లోని కొన్ని గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజలతో మాట్లాడి వారి జీవన స్థితిగతులను, వారికి అందుతున్న ప్రభుత్వ సేవల గురించి అధికారులు తెలిపారు. 60 మంది ట్రైనీ అధికారుల్లో, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు, ట్రైనీ డిప్యూటీ సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీస్ అధికారులు, ట్రైనీ కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, ట్రైనీ మున్సిపల్ కమిషనర్లు, ట్రైనీ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిం టెండ్‌లు, ట్రైనీ జైలర్లు ఉన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, డీఆర్‌డీఏ నరసింహులు, జిల్లా సంక్షేమ అధికారి జరీనా తదితర అధికారులు పాల్గొన్నారు.



రైతుకు బోనస్ అందడంతో సంతోషం వ్యక్తం చేస్తున్న రైతు (ఫైల్)

# రెండు రోజుల్లో బోనస్

**రైతులకు సర్కారు శుభవార్త**

**కర్షకుల ఖాతాలో జమ చేయనున్న ప్రభుత్వం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం వానాకాలం సీజన్ 2025-26లో రైతుల నుండి కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యానికి బోనస్‌గా రూ. 514.36 కోట్లను విడుదల చేసింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 2.17 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటివరకు బోనస్‌గా మొత్తం రూ. 1,939.58 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 17,429 మంది రైతుల నుండి 91,039.600 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో 17,257 మంది రైతుల ఖాతాల్లో రూ. 45.03 కోట్ల బోనస్ మొత్తాన్ని జమ చేయడం జరిగింది. మిగిలిన 172 మంది రైతులకు రూ.0.49 లక్షల బోనస్ మొత్తాన్ని వచ్చే 2-3 రోజుల్లో జమ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చడంతో పాటు సన్న వడ్ల సాగును ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ బోనస్‌ను అందజేస్తోంది. ఈ చర్య ద్వారా రైతులకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ రమేష్ ( ఫైల్ )

# ఉప్పునుంతల టు అమెరికా

**యాప్ ద్వారా అందుకుంటున్న రైతులు**

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** జిల్లావ్యవసాయ శాఖ అధికారులు ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న యూరియా కోసం ప్రత్యేక యాప్ ఏర్పాటు చేశారు. కానీ మండలంలోని రైతులకు ఈయాప్ ద్వారా అందడం లేదు గానీ అమెరికాలో ఉన్న రైతులకు మాత్రం యాప్ ద్వారా యూరియా అందుతుంది. కానీ స్థానికంగా వ్యవసాయం చేస్తున్న రైతులకు మాత్రం జాబ్ బుకింగ్ ద్వారా యూరియా అందడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. వ్యవసాయ అధికారులు యూరియా అందుబాటులో ఉంటుందని యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని సమయాన్ని ప్రకటిస్తే స్థానికంగా ఉన్న రైతులకు యూరియా బుకింగ్ చేసుకునే సరికి సెకన్లలో అయిపోయినట్లు నో స్టాక్ అని కనిపిస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాప్ రద్దు చేసి పాత పద్ధతి ద్వారా యూరియా అందజేస్తే కనీసం క్యూలైన్లలో నిలబడి తీసుకుంటాం కదా అని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ పంట సీజన్ వరకు పాత పద్ధతి ద్వారా యూరియా సరఫరా చేయాలని మండల రైతులు కోరుతున్నారు. స్థానికంగా ఉన్న రైతులకు అందకుండా అమెరికాలో స్థిరపడిన వారికి మాత్రం వారి పేరిట ఉన్న అనుసంధానంతో ఉన్న మొబైల్ ద్వారా వారికి యూరియా ఓకే అవుతున్నట్లు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి సారించి ఈ సీజన్ వరకు పాత పద్ధతి ద్వారా యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# మద్దిమడుగులో సంతు సేవాలాల్ ఆలయ నిర్మాణం

**40 లక్షల బంజారా గుండెల్లో చిరస్థాయిగా**

**ముఖ్యమంత్రి నిలిచిపోతారు**

**విలేకరుల సమావేశంలో ఎంపి బాలరాం నాయక్,**

**రాములు నాయక్**



అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** నల్లమల్ల ప్రాంతంలో మద్దిమడుగు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో బంజారా, గిరిజన ఆరాధ్య దైవంగా భావించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణం చేపట్టాలని నల్లమల్ల వాసి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 40 లక్షల బంజారా సోదరుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బాల రాం నాయక్, మాజీ ఎంఎల్సి రాములు నాయక్ అన్నారు. మంగళ వారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వేర్వేరుగా మాట్లాడారు. నల్గొండ జిల్లా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ ప్రాంతంలో గిరిజన సోదరులు అత్యధికంగా ఉన్నారని వారి ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వెనువెంటనే ఆలయం నిర్మాణానికి సరిపడు స్థలాన్ని సేకరించాలని గిరిజన సోదరులకు హామీ ఇవ్వడంతో వెంటనే అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో మద్దిమడుగు ప్రాంతంలో స్థలాన్ని పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణానికి దాదాపు 20 ఎకరాల స్థలాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మాజీ శాసన మండలి సభ్యులు రాములు నాయక్, జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ కుమార్, రెవెన్యూ అధికారులు గుర్తించారు. నివేదికను జిల్లాకలెక్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదిక సమర్పించారు. టూరిజం ప్రాంతం కావడంతో మద్దిమడుగుతో పాటు సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణం చేపట్టేందుకు ఆర్అండ్‌బిశాఖ అధికారులకు ప్రతిపాదనలు పంపాలని వారికి అప్పగించారని తెలిపారు. గిరిజన సోదరుల ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణం చేపట్టడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 40 లక్షల బంజారా సోదరుల గుండెల్లో చిరస్థాయి లో నిలిచిపోతారని, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశ కృష్ణ ఆశీర్వాదంతో నిర్మాణం పూర్తి అయితే వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారి గిరిజన, బంజారా సోదరులు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటామని వారు అన్నారు. సమ్మక్క సారలమ్మ అమ్మవారి డిజైన్ ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశాలు జారీ చేశారని వారు అన్నారు. భారతదేశంలో ఉన్న రాష్ట్రాలలో ఒకే భాషతో ఉన్న జాతి బంజారా జాతి ఒకటేనని, కాంగ్రెస్ పార్టీ, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీతోనే బంజారా సోదరులు అభివృద్ధి చెందాలని వారు గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఏర్పడితే బంజారా సోదరుల జీవితాలు బాగుపడుతాయని ఎంతో ఆశించామని, కానీ 12 సంవత్సరాల్లో బంజారా సోదరులకు ఉద్యోగాలు కల్పించిన దాఖలాలు లేవని వారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హయాంలోనే బంజారా సోదరులకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4లో ఉద్యోగాలు సాధించుకున్నామన్నారు. ఫిబ్రవరి 15న హైదరాబాద్‌లో బంజారా భవనంలో సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలకు ముఖ్యఅతిథి హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంత్ సేవాలాల్ సేవాలాల్ ఆలయ నిర్మాణం చేపట్టడానికి ప్రకటించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎనుముల రేవంత్ రెడ్డి కి, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, ఎంపీ డా.మల్లు రవి , గిరిజన మంత్రులకు బంజారా సోదరుల తరపున వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. 17న మద్దిమడుగు ప్రాంతంలో ఆలయ నిర్మాణం స్థల సేకరణ పై ప్రతిపాదనలు పంపాలని రోడ్లు భవనాల శాఖ అధికారులకు అప్పగించడం జరిగిందని వారు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లక్ష మందితో సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టేందుకు నామకరణం చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కొంతమంది కావాలని ఈ ప్రాంతంలో సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణం చేపట్టకుడదని చేస్తున్న ప్రయత్నాలు సరికాదని, వారు రాజకీయంగా పోరాటం చేస్తే సరిపోతుంది తప్ప 40 లక్షల గిరిజన సోదరుల ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణాన్ని అడ్డుకోవాలని ప్రయత్నిస్తే సహించే ప్రసక్తి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నే సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణం పూర్తి చేస్తామని గుర్తుంచుకోవాల్సిన అవసరం -మిగతా4లో..

## రంజాన్ మాసంలో మైనారిటీలకు అన్ని ఏర్పాట్లు

**మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసులు**



జమా మజీద్ వద్ద పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసులు

**ఆత్మకూర్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** త్వరలో ప్రారంభం కారుణ రంజాన్ పవిత్ర మాసంలో పట్టణంలోని మైనార్టీ సోదరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టనున్నట్లుగా ఆత్మకూర్ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు అన్నారు. రంజాన్ మాసంలో పట్టణంలోని ఈద్గా వద్ద మంగళవారం రోజు మైనార్టీ సోదరులకు కావలసిన పనులను ప్రారంభించి అయిన ప్రస. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు మున్సిపల్ పాలకవర్గం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే పట్టణంలోని జామా మసీద్ వద్ద పవిత్ర రంజాన్ మాసంలో మైనారిటీ సోదరులకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా రూములు మరియు డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించిన అన్ని పనులను 15 రోజుల్లోగా పూర్తిచేసి సోదరులకు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మకూరు మాజీ ఉపసర్పంచ్ గంగాధర్, మైనార్టీ నాయకులు మహమూద్, ఎన్ ఎస్ యు వై నాయకులు జుబేర మత్, రఫీ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**ఆత్మకూర్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో మంగళవారం రోజు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీ కోడిలో కెసిఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు బ్లడ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆంధ్రపాలకుల స్థిర బంధాల నుండి తెలంగాణను రక్షి ంచడమే కాకుండా దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర పదాల నిలబెట్టిన కేసీఆర్ నాయకత్వం కోరుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఎం.వి.రామన్ విద్యాసంస్థల చైర్మన్ మొగిలి శ్రీధర్ గౌడ్ ఆత్మకూరు మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆత్మకూర్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ పట్టణ అధ్యక్షులు జానకి రాములు టిఆర్ఎస్ నాయకులు మండల రామకృష్ణ, కొత్తబోయే శేఖర్, రియాజ్ అలీ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన బాలకోటి



ముడావత్ బాలకోటి

**భూత్పూర్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపల్ నూతన చైర్మన్‌గా ముడావత్ బాలకోటి(బాలు)మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఉదయం పదిగంటలకే మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని బాలకోటి తన చేంబర్‌లోని తన సీటుపై కూర్చుని కార్యాలయ సిబ్బంధిని పరస్పరం పరిచయాలు చేసుకున్నారు. కార్యాలయ సూపరిన్‌టెండెంట్ నర్సింహులుతో ఫైల్స్ తెప్పించుకుని వివిధ అంశాలపై అధ్యయనం చేశారు. చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తమ నూతన చైర్మన్‌ను సిబ్బంధితో పాటు పార్టీ నాయకులు శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించి, శుభాకాంక్షలు తెల్పుతూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. బాలకోటి మున్సిపాలిటీకి కొత్తేమికాదు. ఇదివరకు బీఆర్ఎస్ హయాంలో ఒకటోవార్డు నుంచి కౌన్సిలర్‌గా గెలిచి ఐదేళ్లు కౌన్సిలర్‌గా కొనసాగారు. మంచితనానికి నిలువెత్తు దర్పణంలా బాలకోటి తన కలుపుగోరుతనంతో అందరితో సోదరభావంతో మసలుకున్నారు. ప్రస్తుతం చైర్మన్‌గా భూత్పూర్ మున్సిపాలిటీ వన్నె తేగలరని భావిస్తున్నారు. భూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ పదవీ ఎస్టీ జనరల్‌కు కేటాయించడంతో బాలకోటిని ఎమ్మెల్యే జీఎంఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించగా, బాలకోటి గులాబీ కారు దిగి, మూడు రంగుల జెండా గల్గిన కాంగ్రెస్ పార్టీలో చేరి తన హస్తవాసిని పరీక్షించుకోగా, బాలకోటికి హస్తం కలిసివచ్చి చైర్మన్‌గా అదృష్టం వరించింది. బాలకోటి ఈ ఐదేళ్లు సుపరిపాలన అందించి భూత్పూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశిద్దాం.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు



గోలి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బిఆర్ఎస్ శ్రేణులు, మాజీ ప్రజా ప్రతి నిధులు కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు కేకు తినిపించుకొని కేసీఆంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు నాయకత్వం లో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందిందన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకో వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు అనిల్ కుమార్, గోవర్ధన్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు విజయ్ గౌడ్, సీనియర్ నాయకులు జోగయ్య, చంద్రమోహన్ రెడ్డి, శేఖర్, నాగులునాయక్, కొండల్‌యాదవ్, లింగం ముదిరాజ్, నిరంజన్, ఆనంద్, రవి, నరసింహ, శేఖర్, శ్రీను, అంజి మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ ఆలయ పూజ సామగ్రి విక్రయ టెండర్లు

**నవాబుపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాకర్లపాడు పర్వతాపూర్ శ్రీ మహిమాన్విత మైసమ్మ అమ్మవారి ఆలయంలో కొబ్బరికాయలు పూలు వాహన పూజ సామాగ్రి వేలం పాటను నేడు బుధవారం 11 గంటలకు మైసమ్మ ఆలయ ప్రాంగణంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారులు మరియు ఆలయ సిబ్బంది గ్రామ ప్రజాప్రతినిధుల సమక్షంలో కొబ్బరి కాయలు పూలు వాహన పూజ సామాగ్రి ఆలయ ప్రాంగణంలో విక్రయించుటకు గాను బహిరంగ వేలం నిర్వహించనున్నారు. టెండర్ దారులు వచ్చేనెల ఏప్రిల్ 9, 2026 సంవత్సరం తారీకు నుంచి ఏప్రిల్ 8, 2027 వరకు విక్రయ సమయాన్ని నిర్ణయించారు. టెండర్లో పాల్గొనేవారు , వేలం పాటకు గంట ముందుగానే నిర్ణీత రుసుమును ఆలయ సిబ్బందికి చెల్లించి వేలంలో టెండర్లు దక్కించుకున్న విక్రయదారులు కొబ్బరికాయల విక్రయదారులు రూ. 4 లక్షల డిపాజిట్, వాహన పూజ సామాగ్రి విక్రయదారు రూ. 2లక్షలు, పూలు పూలదండలు విక్రయదారు రూ. 1లక్ష రూపాయల డిపాజిట్ ను వేలంలో టెండర్ దక్కించుకున్న వారు 48 గంటల్లో టెండర్ డిపాజిట్లను డిడి ల రూపంలో, సకాలంలో చెల్లించాలని ఎండోమెంట్ అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు.

### అమనగల్ మున్సిపల్ చైర్మన్

## పత్య నాయక్‌పై దాడిని ఖండిస్తున్నాం



**వెల్దండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్‌కు చెందిన ఆసుపత్రిపై దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్దండ గిరిజన సంఘం నాయకులు అన్నారు. గిరిజన సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం నాయకులు శంకర్‌నాయక్, హరికిషన్, అరుణ్, పంతునాయక్‌లు మాట్లాడుతూ ఉప్పల వెంకటేష్ గుండాలతో గిరిజన బిడ్డ పత్యానాయక్‌పై దాడులు చేయటం మంచి పద్ధతి కాదని, ఉప్పల వెంకటేష్ అతని అనుచరులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మున్సిపల్ చైర్మన్‌ను ఎన్నుకోవడం జరిగిందని, గిరిజనులపై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో ఆమనగల్ పట్టణం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం నాయకులు కార్డు రామ్, రవి, అంజి, రామదాసు, లక్ష్మణ్‌నాయక్, బాలు నాయక్, శ్రీనునాయక్, సుధీర్‌నాయక్, సుమన్, కిషన్, పాండు, రాహుల్, రవీందర్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# పై చదువుల కోసం విద్యార్థులకు లాప్‌టాప్‌లు అందజేత

**దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది**

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



విద్యార్థిని, విద్యార్థులకు లాప్‌టాప్‌ను అందజేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే



ఇస్రంపల్లి గ్రామానికి చెందిన షబ్బీర్‌కు స్కూటీని అందజేస్తున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** పై చదువులు అభ్యసిస్తున్న విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంటుందనే ఉద్దేశంతో లాప్‌టాప్‌ను ఎమ్మెల్యే అందజేశారు. దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన జి.రాజేష్, ఎన్.పల్లవిలకు లాప్‌టాప్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిజిటల్ విద్యా నేటి అవసరమని, గ్రామీణ ప్రాంతా విద్యార్థులు కూడా పోటీ ప్రపంచంలో ముందుండాలంటే, సాంకేతిక సదుపాయాలు తప్పనిసరిగా అవసరం అన్నారు. ఈ ల్యాప్‌టాప్ పోటీ పరీక్షలకు సిద్ధం కావడం లో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. అనంతరం కౌకుంట్ల మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన శ్యామ్ మరియు ఇస్రంపల్లి గ్రామానికి చెందిన షబ్బీర్ లకు ఫార్మా జనరల్ మేనేజర్ దీపక్ సూద్ తో కలిసి, దివ్యాంగులకు స్కూటీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. దివ్యాంగులు సమాజంలో మంచిగా ఎదగాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు. తదనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి, ఫార్మా జనరల్ మేనేజర్ దీపక్ సూద్‌కి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డికి, వెంకటగిరి గ్రామానికి చెందిన శ్యామ్ ఇస్రంపల్లి గ్రామానికి చెందిన షబ్బీర్ కలిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్రంపల్లి సర్పంచ్ గొల్ల కృష్ణయ్య, ఉప సర్పంచ్ సలాం, మండల సీనియర్ నాయకులు దేవరకద్ర జవహర్, జె.ఎస్.నరసింహ, వడ్డేమాన్ శివకుమార్, దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో అపోహలకు తావుండదు

**మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా

**ఆత్మకూర్ ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలంలో కాంగ్రెస్ పార్టీలో విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకునేందుకు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా విజ్ఞప్తి చేశారు. మంగళవారం రోజు ఆత్మకూరులోని మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ తమకు ఇవ్వకపోవడం మూలంగా పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తుతాయంటూ సోషల్ మీడియాలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ప్రచారం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు తమకు కాకపోయినా పట్టణంలోని ఏడవ వార్డు కౌన్సిలర్ నాగమణి గారికి చైర్పర్సన్ పదవి అప్పజెప్పడం అందరు ఇష్టానుసారంగానే కొనసాగిందని ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. వాకిడి శ్రీహరి ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ప్రతిపక్ష నాయకులు సహకరించాల్సింది పోయి విభేదాలు సృష్టించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఇకనైనా మానుకోవాలని కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి అపోహలకు తావు లేదని వాకిటి శ్రీహరి నేతృత్వంలో అందరం కలిసికట్టుగా పనిచేసే ఆత్మకూర్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు. మక్తల్ నియోజకవర్గం లోని కేవలం ఒక్క ఆత్మకూరు మండలానికి గడచిన రెండు సంవత్సరాల కాలంలో దాదాపు 200 కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఈ విషయంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తూ అభివృద్ధికి అడ్డు తగలడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గత నెలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందిందని అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో ఆత్మకూరులో 10 వార్డులకు గాను ఆరు వార్డులు గెలుచుకొని సంపూర్ణ మెజార్టీ సాధించామని దీంతో పాటుగా రాబోయే ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ బావుటా ఎగరవేయడం ఖాయమని ఈ విషయాన్ని ప్రతిపక్ష నాయకులు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో మైనార్టీ నాయకులు ఎన్ ఎస్ యు వై యోజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిర్మాలపూర్‌లో గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

**పశువులకు రోగాలు రాకుండా టీకాలు వేయించుకోవాలి, జిల్లా పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి జ్ఞానశేఖర్**



తిర్మాలపూర్ లో గర్భకోశ వ్యాధి శిబిరం ప్రారంభిస్తున్న సర్పంచ్ బరిగెల శ్రీకాంత్

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే గ్రామాలలో రైతులు పాడి పశువుల పెంపకం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి జ్ఞానశేఖర్ సూచించారు. మంగళ వారం మండలంలోని తిర్మాలపూర్ గ్రామంలో నాగర్ కర్నూల్ జిల్లా పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థ మహబూబ్ నగర్ వారు సంయుక్తంగా నిర్వహించిన శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బరిగెల శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఉచిత గర్భ కోశ వ్యాధి చికిత్స శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి జ్ఞాన శేఖర్, వైద్య అధికారులు డా. ప్రవీణ్ కుమార్, డా. పొట్టల వెంకటేశ్వర్లు, డా. బుచ్చమ్మ, పశు వైద్య సిబ్బంది పొట్టల శ్రీను, జెవి ఓ హబీబ్, మిరాజ్, గోపాల మిత్రులు కొట్టే తిరుపతయ్య, అంజయ్య, శ్రీను, గోపాల మిత్ర సూపర్‌వైజర్ గట్టు మురళీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ రేణయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేష్, గ్రామస్తులు సదానంద చారి, బోడ శేఖర్ యాదవ్, రాఘవరెడ్డి, వాడి రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ సకాలంలో గర్భకోశ వ్యాధి పరీక్షలు చేయించి వాటికి తగిన చికిత్స చేయించి సరైన పోషణ ఉంటే సకాలంలో ఎదకు వచ్చి చూళ్ళు కట్టే అవకాశం ఉంటుందన్నారు. బాడీ పశువుల యజమాని పద్ధతుల గురించి రైతులకు వివరించారు . ఈ కార్యక్రమానికి పశు వైద్యాధికారులు గ్రామాన్ని సందర్శించి పాడి రైతులకు సూచనలు ,సలహాలు అందించారు.

# ప్రజా పాలన ప్రభుత్వంలోనే అభివృద్ధిలో పారదర్శకత

**టిపిసిసి ఉపాధ్యక్షులు డా. చిక్కుడు వంశీకృష్ణ**



నర్సాయిపల్లిలో గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** ఉమ్మడి రాష్ట్రంలో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నే అభివృద్ధిలో పారదర్శకత ఉందని టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మంగళవారం బల్మూరు మండలం నర్సాయపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులచే మంజూరైన 20 లక్షల వ్యయంతో చేపట్టబోయే గ్రామపంచాయతీ భవనానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 సంవత్సరాల తర్వాత అభివృద్ధి గ్రామాల్లో కొనసాగుతుందని, గత పాలకుల హయాంలో పారదర్శకత లోపించిందని గుర్తు చేశారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. వంశీకృష్ణతో పాటు గ్రామ సర్పంచ్ పద్మ రాము, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ రాఘవులు, ఐకెపి ఎపిఎం సైదులు, పంచాయతీ కార్యదర్శి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కృష్ణా నాయక్, బలరాం నాయక్, డిసిసి కార్యదర్శి కాశన్న యాదవ్, మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్, నర్సింగరావు, ఎల్లికంటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు మశన్న, కార్యదర్శి సంపంగి రమేష్, కొండారెడ్డిపల్లి సర్పంచ్ పంబ రాధాకృష్ణ, తుమ్మన పేట సర్పంచు పుట్ట సురేష్, కొండనాగుల సర్పంచు పద్మ, మహాదేవపూర్ సర్పంచ్ ఉమ్మడి సైదులు, యువజన ఉపాధ్యక్షులు తగురం మహేష్, ప్రధాన కార్యదర్శి గోరటి శివ, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జ్ఞాన సముపార్జన కోసం చదవాలి

**జాతీయస్థాయి నిపుణులు డా. సురేష్ కుమార్**



అవగాహన కల్పిస్తున్న నిపుణులు డా. సురేష్ కుమార్

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** విద్యార్థులు కేవలం మార్కుల కోసం కాకుండా జ్ఞాన సముపార్జన కోసం చదవాలని జాతీయస్థాయి నిపుణులు డా.సురేష్ కుమార్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మెంటరింగ్ కార్యక్రమానికి ఆయన పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి, వారిని అంతర్జాతీయ స్థాయి పోటీ తత్వానికి సిద్ధం చేయడమే ఉపాధ్యాయుల ప్రధాన పాత్రని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాలలో వచ్చే మార్పులను దృష్టిలో ఉంచుకొని, ఉన్నత లక్ష్యాలను ఎలా ఎంచు కోవాలో వివరించారు. నైపుణ్యాభివృద్ధి, విమర్శత్మక ఆలోచన, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆ పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన డా. సురేష్ కుమార్ వంటి నిపుణులు మన గ్రామీణ ప్రాంతా పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను మెంటరింగ్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ సెషన్ ద్వారా విద్యార్థులలో నూతన ఉత్సాహం నింపిందని, వారి ఆలోచన విధానంలో సానుకూల మార్పు వచ్చిందని మెంటరింగ్ సేషన్‌లో విద్యార్థులు అడిగిన పలు సాంకేతిక, విద్యకు సంబంధించిన సందేహాలను డా.సురేష్ కుమార్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి నిపుణులు డాక్టర్ సురేష్ కుమార్, రాజస్వ ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు నీలం శ్రీధర్, పోకల సతీష్, ఆజ్మతుల్లా, శ్యాంసుందర్ గౌడ్, శ్రీనివాసులు, రాజ వర్ధన్ రెడ్డి ,వీరోజు రాజు, శ్యామల గౌరీ, బిల్కిస్, కల్పన,కవిత, గోపి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడి**

## ఎండిపోతున్న పంట పొలాలు

**కంసాని పల్లి రైతుల ఆవేదన**

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** మండలంలోని కంసానిపల్లి గ్రామానికి తాడురు సబ్ స్టేషన్ నుంచి సరఫరా అవుతున్న విద్యుత్ సరఫరా లో ఐదు రోజుల నుంచి అంతరాయం ఏర్పడి అరకొర సరఫరా తో పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆ ఫీడర్‌లో ఉన్న కంసానిపల్లి, కంసానిపల్లి తాండ, రంగంపేటలో సాగు చేసుకున్న మొక్క జొన్న, వేరుశనగ పంట ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా లో ఏర్పడుతున్న అంతరాయం గురించి చెప్పడానికి సంబంధిత విద్యుత్ ఎఇ కి ఎన్నిసార్లు ఫోన్ చేసిన స్పందించడం లేదని, విద్యుత్ ఎడిఇ స్పందించి విద్యుత్ సరఫరా పట్ల పరిశీలించాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు.

## విద్యుద్ఘాతంతో పాడి పశువులు మృతి

**బాధితులకు రూ.80వేల చెక్కును అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**



బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** విద్యుత్ ఘాతంతో పాడి పశువులు మృతి చెందిన ఘటనలో బాధిత రైతు కుటుంబాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పశువులమృతి వల్ల ఏర్పడిన ఆర్థికనష్టాన్ని గుర్తించిన ఎమ్మెల్యే బాధితకుటుంబానికి విద్యుత్‌శాఖ ద్వారా రూ. 40వేల చొప్పున రూ. 80వేల రూపాయల పరిహారం చెక్కును కౌకుంట్ల మండలం ఇస్రంపల్లి గ్రామానికి చెందిన వెంకటన్న, కథలయ్యకు కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాడి పశువులు రైతు కుటుంబానికి జీవనాధారం అని, ఇలాంటి ఘటనలు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ రెడ్డి, ఇస్రంపల్లి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెనిమెళ్ళలో పారిశుద్ధ్య పనులు



పెనిమిళ్ళలో జెసిబి యంత్రంతో పారిశుద్ధ్య పనులు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** మండలంలోని పెనిమెళ్ళ గ్రామంలో మంగళవారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ప్రత్యేక అధికారుల పాలనలో లోపించిన పారిశుద్ధ్యంతో గ్రామ ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వర్షాకాలంలో ఎపుగా పెరిగిన ముళ్ళ చెట్లు, మురికి గుంతలు ఏర్పడి దోమల బెడద అధికం కావడంతో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎంపికైన మేడసాని శ్రీలత విజేందర్ రెడ్డి పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. అదేవిధంగా గ్రామంలో కొన్ని రోజుల నుంచి వీధి దీపాలు లేక అంధకారంలో ఉన్న గ్రామంలో వీధి దీపాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు, ఎన్నో రోజుల నుంచి ఎదురుచూసిన వీధి దీపాల ఏర్పాటుతో గ్రామస్తులు గ్రామ సర్పంచు మెడసాని శ్రీలత విజేందర్ రెడ్డికి ప్రత్యేకంగా అభినం దనలు తెలిపారు. గ్రామంలో ఏ వార్డులో వార్డులో సమస్యలు న్న వార్డు సభ్యుల సహకారంతో నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె అన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

**- నాయకులకు సన్మానం**

**దామరగిద్ద, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామంలోని శివాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నారాయణపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు, నారాయణపేట మున్సిపల్ కౌన్సిలర్ డా. భాగ్యవతి మల్లేష్ , తెలంగాణ జాగృతి జిల్లా నాయకుడు సంకల్పూర్ మల్లేష్ , తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపన్‌పల్లి గ్రామ శివాలయ కమిటీ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్ డా. భాగ్యవతి మల్లేష్‌ని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో గవినోళ్ల జనార్దన్, ఎరుకలి రాములు, యాదగిరి సంతోష్, దొబ్బలి రాములు, దొబ్బలి అంజి, రంగయ్య గౌడ్, ఉపసర్పంచ్ ఊరబావి అంజి, నీలి మల్లికార్జున్, సుబ్బి హన్మంతు, దుల్లక్కడి నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈలో జాగృతి విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

**వనపర్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** నిన్న విడుదలైన జెఇఇ సెషన్ 1 2026 ఫలితాలలో జాగృతి కళాశాల విద్యార్థులు మరోకసారి ప్రభంజనం సృష్టించారు, 100 పర్సంటైల్‌కు గాను సిహెచ్. అరుణ్ 91.69పర్సంటైల్‌ని సాధించాడు.అదే విధంగా 90.12 గణేష్, 89.96 జయంతి, 82.62 శ్రీలేఖ, 80.92 సాయిశివాణి, జెఇఇ 2026 లో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. జెఇఇ 2026లో 27 మంది విద్యార్థులు రాయగా అన్ని కేటగిరీలలో కలిపి 16 మంది విద్యార్థులు జెఇఇ అడ్వాన్స్‌కు అర్హత సాధించడం జరిగింది. రాష్ట్ర స్థాయిలో మంచి పర్సంటైల్‌ని సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్, యజమాన్య సభ్యులు శ్యామ్ కుమార్, సత్యనారాయణ, భాస్కర్,అధ్యాపక, అధ్యాపకేతర బృందం, బొకె, శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డా. అంబటి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎటువంటి లాంగ్ టర్మ్ కోచింగ్ లేకుండా రెగ్యులర్ ఇంటర్ విద్యతో పాటు జెఇఇ, నీట్, ఎప్‌సెట్ బ్యాచులను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సాధారణ విద్యార్థులతో రాష్ట్ర జాతీయ స్థాయి ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అని తెలియచేయుటకు ఎంతో సంతోషిస్తున్నాం. విద్యార్థులతో కార్పొరేట్ ప్రణాళికా, మెటీరీయల్ తో 26 సంవత్సరాల అనుభవం గల కార్పొరేట్ స్థాయిఅధ్యాపకులతో జెఇఇ,నీట్,ఎప్‌సెట్ బ్యాచులనుసమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుంది, దీనికి నిదర్శనమేపై ఫలితాలు అని కళాశాల యాజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యాచార కేసులో నిందితుడికి జైలు శిక్ష

- ◆ వెయ్యి రూపాయల జరిమానాలతో పాటు ఒక సంవత్సరం జైలు శిక్ష
- ◆ కేసు వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి వెంకటేశ్వరరావు

**వనపర్తి, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** రాత్రి సమయంలో ఇంటిలోకి అక్రమంగా ప్రవేశించి మైనర్ బాలికను కత్తితో బెదిరిస్తూ అత్యాచారానికి యత్నించిన కేసులో నేరం రుజువవ్వడంతో నేరస్తునికి ఒకసంవత్సరం జైలుశిక్షతో పాటు 5వేల రూపాయలు జరిమానా విధించిన వనపర్తి జిల్లా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత మంగళవారం నాడు తీర్పు ఇవ్వడం జరిగిందని వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు.కేసు యొక్క వివరాలు:27.08.2019 తేదీన రాత్రి సమయంలో వెల్టూరు గ్రామంలో తన ఇంటిలో నిద్రిస్తున్న తన కుమార్తెపై అదే గ్రామానికి చెందిన దయ్యాల మహేష్ అనే వ్యక్తి ఇంటిలోకి ప్రవేశించి 17 సంవత్సరాల తన కూతురిపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఈ సంఘటన ఫిర్యాదు దారు తేది: 27.08.2019 తేదీన పెద్దమందడి పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు.అప్పటి పెద్దమందడి ఎస్సై విజయ భాస్కర్, కేసు నమోదు ఇన్వెస్టిగేషన్ ప్రారంభించారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, నిందితుడు అక్రమంగా ఇంటిలోకి ప్రవేశించి ఆమెను లేపి బలవంతానికి యత్నించాడని, ఆమె ప్రతిఘటన చేయగా కత్తితో బెదిరించి అత్యాచారానికి యత్నించి యువతి గట్టిగా అరవడంతో సమీప నివాసి సంఘటన స్థలానికి చేరుకుని నిందితుడినిఅడ్డుకున్నట్లు అనంతరం నిందితుడు అక్కడి నుండి తప్పించుకున్నట్లు తెలిపారు. సంఘటన జరిగిన ప్రాంతంలో ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు సేకరించి చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఇది గుర్తించిన చుట్టు ప్రక్కన వారు తమ సమీప బంధువులు సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులకు తెలియజేశారు.దీనిలోభాగంగా సాంకేతికంగా అవసరమైన ఆధారాలను సేకరించి నివేదికను తయారుచేసి. అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి ఎస్సై విజయ భాస్కర్,ఈ సంఘటనపై అప్పటి మొదటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కేసునమోదు చేసి పైన పేర్కొనబడిన నిందితులను రిమాండ్ కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. జిల్లా ఎస్పీ సునితరెడ్డి ఆదేశాల మేరకు ప్రస్తుత ఎస్సై జలంధర్‌రెడ్డి, వనపర్తి కోర్టు లైజనింగ్ అధికారి కె, సత్యం, కోర్టుకానిస్టేబుల్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. శ్రీనివాసచారి వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయిన ందున మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత తీర్పు వెలువరించడం జరిగిం దని వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు.ఈ కేసులో నేరస్తులకు శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను డిఎస్పీ అభినందించారు.

## బీజేపీ విజయానికి సహకరించిన ఓటర్లకు కృతజ్ఞతలు



మాట్లాడుతున్న పోషల్ వినోద్

**నారాయణపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణం కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణం అధ్యక్షుడు పోషాల వినోద్ మాట్లాడుతూ పేట మున్సిపాలిటీపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయడానికి సహకరించిన పట్టణ ప్రజలందరికీ పోస్టల్ వినోద్ ధన్యవాదాలు తెలిపారు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి చైర్మన్ ప్రమాణ స్వీకారం వరకు పార్టీ అభ్యర్థులకు అండగా నిలిచిన ప్రతి ఓటరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డి.కె.అరుణ సహకారం విశేషమని పేర్కొన్నారు. 24 వార్డులకు గాను 12 సీట్లు బీజేపీఖాతాలో పడటానికి ప్రజల మద్దతేకారణమన్నారు. పార్టీకి ఎల్లప్పుడూ మార్గదర్శకత్వం వహించిన సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, రతన్ పాన్‌రెడ్డి, జిల్లా ఎన్నికల ఇన్‌చార్జ్ బాల్ రెడ్డి,టౌన్ ఎలక్షన్ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి,పట్టణఎలక్షన్ కన్వీనర్ రఘురామయ్యగౌడ్, కోకన్వీనర్ వెంకటయ్యతో పాటు కార్య కర్తల కృషిని అభినందించారు. కొద్ది తేడాతో కొన్ని వార్డుల్లో ఓటమి పాలైనా గెలుపుఅంచుల వరకు తీసుకెళ్లిన ప్రతికార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా బీజేపీకి మద్దతుగా ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పేట ప్రజల ఆశీస్సులు,అభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు మణి శంకర్, జిల్లా మీడియా ఇన్చార్జ్ కిరణ్ ధాగే పాల్గొన్నారు.

## 18,19 తేదీలలో టీఎన్జీఓ జిల్లా శాఖ ఎన్నికలు

**నారాయణపేట, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా శాఖ 2026-2029 మూడేళ్ల కాలానికి కార్యవర్గ ఎన్నికలు ఫిబ్రవరి 18, 19 తేదీలలో నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి బి. రాజేష్ (డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలు నారాయణపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ వేదికగా జరుగుతాయి. ఫిబ్రవరి 18న ఉదయం 10.00 నుండి 11.00 గంటల వరకు నామినేషన్ ఫారాలు విక్రయిస్తారు. అదే రోజు ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 12.00 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మధ్యాహ్నం 1.00 గంటకు పరిశీలన, మధ్యాహ్నం 2.00 నుండి 3.00 గంటల వరకు ఉపసంహరణ ప్రక్రియ ఉంటుంది. అవసరమైతే ఫిబ్రవరి 19న ఉదయం 9.00 నుండి 11.00 గంటల వరకు పోలింగ్ నిర్వహించి, మధ్యాహ్నం 1.00 గంట నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు ప్రెసిడెంట్, అసోసియేట్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లు, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలు, ట్రెజరర్, పబ్లిసిటీ సెక్రటరీ, స్పోర్ట్స్ సెక్రటరీతో పాటు కార్యవర్గ సభ్యుల పదవులకు ఎన్నికలు జరుగుతాయి. నామినేషన్ ఫారం ధర రూ.200, నామినేషన్ ఫీజు రూ.300గానిర్ణయించారు. ప్రతిఅభ్యర్థి ఉద్యోగుల గొంతుకసభ్యత్వం కింద రూ.1000 చెల్లించాలి. ప్రతి నామినేషన్‌కు ఇద్దరు ఓటర్లు ప్రతిపాదకులుగా ఉండాలి ఎన్నికలను టీఎన్జీఓ కేంద్ర సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహిస్తామని ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లా పత్రికామిత్రులు,మీడియా ప్రతినిధులు ఈఎన్నికల కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించారు.

## ప్రజా పాలనలోనే గ్రామాల అభివృద్ధి

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ప్రజా పాలనలోని గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం కౌకుంట్ల మండలంలోని అప్పంపల్లి గ్రామంలో తొమ్మిది లక్షల ముడా నిధులతో సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ స్వర్ణ మనోహర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.గ్రామంలోని అంతర్గత రహదారులు వర్షాకాలంలో బురదమయంగా మారడంతో ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే జిఎంఆర్ చొరవతో ముడా నిధులు మంజూరయ్యాయని వారు తెలిపారు. గ్రామంలోని కొత్తగేరిలోని నెల్లికొండి సాయిలు ఇంటి నుంచి మాదారం కర్రెన్న ఇంటి వరకు, బంగ్లా నారాయణగౌడ్ ఇంటి నుంచిబోయ కొండన్న ఇంటి వరకు నూతనంగా సిసి రోడ్ల పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పోలీస్ రాఘవరెడ్డి, సుదర్శన్, కాంట్రాక్టర్లు యాదిరెడ్డి, మాధవరెడ్డి ,పార్టీ నాయకులు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్

# సంత్ సేవాలాల్‌కు ఘన నివాళి

### ఆకట్టుకున్న బంజారా నృత్యాలు


బంజారాల నృత్యాలు


భోగ్ బండార్ పూజ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి17, ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం ఎస్సీ,ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణములో సంత్ సేవాలాల్ మహారాజ్ యొక్క 287వ జయంతి ఉత్సవాల భోగ్ బండార్ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్, అతిథులుగా ప్రొ॥ పి.రమేష్ బాబు, అలాగే కీనోట్ స్పీకర్‌గా డా. తేజావత్ బెల్లయ్య నాయక్ హాజరై ప్రసంగించారు. ప్రొ॥ జి.ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ 287వ జయంతి పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించ డం సంతోషం అన్నారు. సంత్ శ్రీ సేవాలాల్ 287 సంవత్స రాల క్రితం సమాజంలో గౌరవప్రదంగా బతకాలని చెడు వ్యస నాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా మద్యపానము ధూమ పానములకు దూరంగా ఉండాలని సూచించారు.అలాగే నిరంత రము సత్యమునే మాట్లాడాలని, అందరూ చదువుకోవాలని హింస మార్గాన్ని వీడాలని, ప్రేమని పంచాలని సూచంచారు.కీనోట్ స్పీకర్ డా.తేజవత్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ సంత్ శ్రీసేవాలాల్‌నిస్వార్థపరుడు,ప్రతి మనిషి చాలా ఉన్నతంగా జీవిం చాలని కోరారు. ప్రతి మనిషి గౌరవంగా జీవించాలని కోరారు. ప్రస్తుతంఇండిజినియస్ ట్రైబ్స్ మన చరిత్ర మనమే రాసుకోవాలని వేరేవారు రాస్తే వాళ్లకు అనుకూలంగా రాస్తారని తెలిపారు. సంత్ సేవాలాల్ అజ్ఞానులను జ్ఞానవంతులుగా మార్చారని పేర్కొన్నారు.సంత్ సేవాలాల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తండాలు తిరుగుతూ లంబాడాలను చైతన్యవంతులను చేస్తూ మద్యపానం చేయరాదని దొంగతనాలు చేయరాదని ధూమపానము చేయకూ డదని భక్తి మార్గములే ప్రజలు నడవాలని సూచించినారు రిజిస్టర్ ప్రొ॥పి.రమేష్‌బాబు మాట్లాడుతూ సేవాలాల్ సక్రమ మైన మార్గంలో నడవాలని 100% ట్రూత్‌ను నమ్మాలని అబద్ధాలు మాట్లాడవద్దని ప్రజలు భక్తి మార్గములలో నడవాలని సూచిం చారు అన్నారు. డా.నాగంకుమారస్వామి మాట్లాడుతూ సంత్ శ్రీసేవాలాల్ జీవితాంతము అహింసా మార్గాన్ని చూపాంన్నారు ప్రస్తుత విద్యార్థులు చరిత్ర తెలుసుకోవాలని అందులో ప్రస్తుత సమాజానికి ఉపయోగపడేటివి గ్రహించాలని కోరారు. కార్యక్రమంలో యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రిన్సిపల్ డా.బి మధుసూదన్ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డా. కే.ప్రవీణ, న్యాయ కళాశాల ప్రిన్సిపల్ డా.జె.మాళవి, కాలేజ్‌ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డా. ఏ.కరుణాకర్‌రెడ్డి, గద్వాల పిజి సెంటర్ ప్రిన్సిపల్ డా. వెంకట్‌రెడ్డి, డా.ఎస్. రవికుమార్, డా. ఏ.ఈశ్వర్ కుమార్, డా. వి. ప్రభాకర్ రెడ్డి, డా.ఎం. వెంకటేష్, డా. రామ్మోహన్, డా.బి.పర్వతాలు, సూపరింటెండెంట్ ఆర్. రవీందర్, డా.లక్ష్మి, డా.జయనాయక్, డా.బషీర్ అహ్మద్, సూర్య నాయక్, విద్యార్థినులు సాంస్కృతిక కళా ప్రదర్శన ప్రదర్శించారు.

## ఇన్ఫోసిస్‌ను సందర్శించిన బిఆర్ఆర్ కళాశాల బృందం



బిఆర్ఎస్ కళాశాల బృందం

**జడ్చర్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** జడ్చర్లకు చెందిన డాక్టర్ బి.ఆర్. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు టీఎస్ కేసి వారి సారథ్యంలో ఇన్ఫోసిస్ పారిశ్రామిక క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ద్వారా ఏర్పాటు చేసిన క్షేత్ర పర్యటనకు విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు ప్రత్యక్ష అనుభవాలను అందించడం కోసం క్షేత్ర పర్యటనలను నిర్వహిస్తారు. మన దేశంలో ఒక అత్యుత్తమమైన మల్టీ నేషనల్ కంపెనీ అయినా ఇన్ఫోసిస్ పారిశ్రామిక క్షేత్రాన్ని సందర్శించడం ద్వారా విద్యార్థులు సాంకేతిక రంగంలో ఉన్న వివిధ ఉపాధి అవకాశాలను ఏ విధంగా అందిపుచ్చుకోవచ్చని శిక్షకుల ద్వారా తెలుసుకున్నారు. కళాశాల విద్యార్థులు పారిశ్రామిక రంగము యొక్క అభివృద్ధిని, విస్తృతమైన పరిధిని, దేశ ఆర్థిక అభివృద్ధిలో పారిశ్రామిక రంగము యొక్క ప్రాముఖ్యతను ఈ క్షేత్ర పర్యటన ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థులు ఇన్ఫోసిస్ లో ఉన్న వివిధ ఉద్యోగాలు, నియామక ప్రక్రియ, పనితీరు, పని గంటలు, పదోన్నత ప్రక్రియ వివిధ ప్రాంతాలలో పనిచేయు ప్రక్రియను విధానాలను శిక్షకులు మానస మురళీ ధరన్ తెలియజేశారు. ఉద్యోగము ఎటువంటి అర్హతలను కలిగి ఉండాలి. ఒక డిగ్రీ చదువుతున్న విద్యార్థిఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగ సాధనకి కావలసిన ఆటిట్యూడ్, స్కిల్స్,నాలెడ్జ్ అను అంశాలను ఏఎస్‌కే అనే టెక్నిక్ ద్వారా అధ్యయనం చేయడం జరిగింది.ఇన్ఫోసిస్ ద్వారా నిర్వహించబడుతున్న సోలార్ ప్లాంటు నువిద్యార్థులు సందర్శించారు.చుట్టుపక్కల ప్రాంతంలోకి విద్యుత్ సరఫరాకి సంబంధించి సోలార్ ప్లాంట్ నిర్వహణకు సంబంధించిన విషయాలను విద్యార్థులు ఈ క్షేత్ర పర్యటనలో ప్రత్యక్షంగా చూడగలిగారు.ఈ క్షేత్ర పర్యటనకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జీ సుకన్య ప్రేరణకల్పించారు.టీఎస్ కేసి కోఆర్డినేటర్ డా.నాగలక్ష్మి సారథ్యంవహించగా, టిఎస్‌కేసి మెంటర్‌వీరప్రతాప్, అధ్యాపకులు శంకర్,సౌమ్య,విద్యార్థులుపాల్గొనిపర్యటన విజయవంతం చేశారు.

## పల్లెల స్థితిగతులపై గ్రూప్1 అధికారుల అధ్యయనం


అమ్మాపూర్‌లో మహిళలతో మాట్లాడుతున్న అధికారుల బృందం

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** పల్లె జనాల స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు గ్రూప్ 1 అధికారుల బృందం మంగళవారం గ్రామాల పర్యటనకు రావడం జరిగింది. మండలంలోని లాల్ కోట, అమ్మాపూర్ గ్రామాలను అధికారులు సందర్శించి ఆయాగ్రామ సచివాలయంలో మహిళా సంఘాలతో సమావేశమయ్యారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొంది సకాలంలో చెల్లిస్తున్నారా, రుణాలు పొంది ఆర్థికంగా ఎదిగారా అనే అంశాలపై మహిళా సంఘ సభ్యులను గ్రూప్ 1 అధికారులు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి నుంచే శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు అధికారుల బృందం సూచించారు. మేము కూడా చిన్నప్పటినుంచి విద్యలో రాణించడం వల్లే ఈ స్థాయికి చేరుకున్నామని మీరు కూడా విద్యను నిరక్ష్యం చేయకుండా చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆయా శాఖల అధికారులతో సమావేశమై ప్రభుత్వం నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారా అనే అంశాలపై అడిగి తెలుసుకున్నారు. గ్రామాల పర్యటన వల్ల ప్రజల స్థితిగతులపై అధ్యయనం చేస్తామని అధికారుల బృందం తెలిపారు. బుధవారం రోజున ఆయా గ్రామాల్లో అధికారుల బృందం పర్యటిస్తారని అధికారులు తెలిపారు.లాల్కోట గ్రామానికి ఆరుగురు గ్రూప్ 1 అధికారులు బృందం, అమ్మాపూర్ గ్రామానికి ఆరుగురు గ్రూప్ 1 అధికారుల బృందం రావడం జరిగింది. గ్రామాల పర్యటనకు వచ్చిన గ్రూప్ 1 అధికారుల బృందాలకు ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు, తహసిల్దార్ ఎల్లన్నలు పర్యవేక్షిస్తున్నారు.

## కారుకొండ, కొల్లూరులో గ్రూప్ 1 అధికారుల పర్యటన

**నవాబుపేట, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కొల్లూరు,కారుకొండ గ్రామాల్లో గ్రూప్ వన్ శిక్షణ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా శిక్షణాధికారులు గ్రామంలో పలు అంశాలపై పర్యటించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల జీవన విధానం, స్థితిగతుల వంటి అంశాలను పరిశీలించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, హరితవనం, నర్సరీ, ప్రభుత్వ పాఠశాల ఆవరణ, మంచినీటి సరఫరా, సీసీరోడ్ల నిర్మాణం, రేషన్ దుకాణం, క్రీడాప్రాంగణాలను పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారు. ఇందులో కొల్లూరు గ్రామంలో పర్యటించిన గ్రూపు శిక్షణ అధికారులు కొందుటి సాయి విశ్వనాథ్,డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్,పూజారి శ్రావణి మున్సిపల్ కమిషనర్, విజయ రామ రాజు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్,నితీష్, పి డి సి,నాగ శివాని రెడ్డి, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్, వినోద్ రెడ్డి, డిప్యూటీ సుప్రిండెంట్ ఆఫ్ పోలీస్,పర్యటించగా, కారుకొండ గ్రామంలో సామ ఆనంద్ రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్, రాజ్యలక్ష్మి, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్,రోజాబాయి డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, సందీప్ పిడిసి,ఐశ్వర్య, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,మహేష్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌లతో పాటు మండల అధికారులు ఎంపీడీవో జయరాములు, కొల్లూరు సర్పంచ్ సేవియా నాయక్, ఆయా శాఖల సిబ్బంది, గ్రామ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్‌రెడ్డి


చిన్న రాజమూరు ఆంజనేయస్వామిని దర్శించుకున్న దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి దంపతులు

**దేవరకద్ర,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** చిన్న రాజమూర్ ఆంజనేయస్వామిని దేవరకద్ర మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. దేవరకద్ర మండలంలోని చిన్న రాజమూర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి దర్శించుకున్నారు. మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ ఆ దేవుని ఆశీస్సులతో ,దేవరకద్ర పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సహకారంతో దేవరకద్ర మున్సిపాలిటీకి రూ.30 కోట్లతో ప్రత్యేక నిధులను కేటాయించి అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండా శ్రీనివాసరెడ్డి దంపతులు, మండల ఓబీసీ అధ్యక్షులు గోపాల్, చిన్న రాజమూర్ సర్పంచ్ హనుమంతు, భరత్‌కుమార్,ఆంజనేయులు, ఎర్రగుళ్ల ఆంజనేయులు, మేదరి శ్రీను, సాకలి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌ను రద్దు చేయాలి


యాప్‌ను రద్దు చేయాలని వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ,ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ప్రభుత్వం తీసుకు వచ్చిన యూరియా యాప్‌తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రద్దు చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్తీక్‌కుమార్‌కు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాప్‌తో సంబంధం లేకుండా రైతులకు యూరియా పంపిణీ చేయాలని, రైతుల వద్ద స్మార్ట్ ఫోన్లు లేవని, వాటిలో ఫోన్లలో ఫర్టిలైజర్ యూరియా యాప్ లేదని, వారికి అవసరమైన యూరియా బస్తాలు ఎలా పొందుతారని ప్రశ్నించారు. యాప్‌లో బుక్ చేస్తుండగానే క్షణాల్లో అయిపోతున్నాయని, పాత పద్ధతిద్వారానే రైతులకు యూరియా పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, వెంకటయ్య,జంగిల్ నిరంజన్, నరసింహ ముదిరాజ్ పోలే అశోక్, హనుమంతు నాయక్,రాఘవరెడ్డి, జంగిలి ప్రసాద్, బాల్ జంగయ్య, ధన్‌సింగ్‌నాయక్, శ్రీనుతో పాటు తదితరులు ఉన్నారు.

## అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు

- ◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని మీడియా ప్రతినిధులకు 2026,28 సంవత్సరాలకు కొత్త అక్రిడేషన్‌ల జారీ కొరకు నూతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీలో సభ్యత్వం పొందేందుకు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 252 ప్రకారం జిల్లాలోని మీడియా అసోసియేషన్లు, సంఘాలు తమ ప్రతినిధి పేరును లెటర్ ప్యాడ్ పై రాసి ఫిబ్రవరి, 19 లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.1. బిగ్ తెలుగు డైలీ నుండి ఒక ప్రతినిధి. 2. ఉర్దూ డైలీ నుండి ఒక ప్రతినిధి 3. మీడియం డైలీ నుండి ఒక ప్రతినిధి 4. స్మాల్ డైలీ నుండి ఒక ప్రతినిధి 5. ఎలక్ట్రానిక్ మీడియా నుండి ఒక ప్రతినిధి 6. వీడియో జర్నలిస్ట్ నుండి ఒక ప్రతినిధి 7. ఫోటో జర్నలిస్ట్ నుండి ఒక ప్రతినిధి పై సూచించిన ప్రతినిధులు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 252 లోని రూల్ 3, సబ్ రూల్ 1(సి) ప్రకారం ఫుల్ టైం జర్నలిస్ట్ అయిఉండాలి. అదే విధంగా బిగ్ డైలీ ప్రతినిధి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధికి 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి, మిగిలిన ప్రతినిధులకు కనీసం 5 సంవత్సరాల మీడియా రంగంలో అనుభవం కలిగి ఉండాలి. నిబంధనల ప్రకారం జిల్లాలోని అసోసియేషన్‌లు, సంఘాలు తమ ప్రతినిధుల పేర్లను ఫిబ్రవరి 19 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి, వనపర్తి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. గడువుతర్వాత వచ్చిన ఎలాంటి ప్రతిపాదనలు ఎట్టిపరిస్థితుల్లోనూ స్వీకరించబడవని తెలియజేశారు.

## రేషన్ బియ్యం వేలం

**నారాయణపేట, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన రేషన్ బియ్యాన్ని ఈ నెల 25న వేలం వేయనున్నట్లు జిల్లా పౌర సరఫరా అధికారి బాల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 644.67 క్వింటాళ్ల బియ్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం బహిరంగ వేలంద్వారా విక్రయించనున్నట్లు చెప్పారు వేలంలో పాల్గొనదలచిన టెండర్ దారులు ఈ నెల 18.02.2026 నుంచి 21.02.2026 తేదీలమధ్య రూ.25,000 డీడీ చెల్లించి తమ దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. వేలం ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు జిల్లా పౌర సరఫరా కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు ఆసక్తి గల వ్యాపారులు నిర్ణీత గడువులోపు అవసరమైన పత్రాలు సమర్పించి వేలంలో పాల్గొనాలని జిల్లా పౌర సరఫరా అధికారి కోరారు.

## బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన

**మక్తల్‌టౌన్, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** బాల్యవివాహాలపై అవగాహన జిల్లా న్యాయసేవ సంస్థ ఆదేశంతో మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలికలకు చిన్నతనంలో వివాహాలు చేస్తే వారిలో వచ్చే శారీరక, మానసిక కష్టాల గురించి 2006వ సంవత్సరం లో వచ్చిన బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి జిల్లా న్యాయసేవ సంస్థ పారలీగల్ వాలంటరీ జి. నారాయణ అవగాహన కల్పించడం జరిగినది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకీర్‌హుసేన్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి శిక్షణలో నూతన సర్పంచులు

**నవాబుపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు జిల్లా కేంద్రంలో ఆర్థిక పరిస్థితిని మార్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించేందుకు జిల్లా కేంద్రంలో 5 రోజులపాటు శిక్షణ అందించే కార్యక్రమంలో భాగంగా శిక్షణ తరగతులకు నవాబుపేట మండల వ్యాప్త గ్రామాల సర్పంచులు హాజరయ్యారు.ఈ శిక్షణ గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు, ఆర్థికస్థితిని మెరుగుపరచడం,మౌలిక సదుపాయాలు కల్పించడం, ఉపాధి అవకాశాలు పెంపొందించడం, పేదరిక నిర్మూలన వంటి వాటిపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ శిక్షణ తరగతులు జాతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంటు పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో నవాబుపేట మండల పరిధిలోని 42గ్రామాలనూతనంగాఎన్నికైనసర్పంచులుఅందరూ పాల్గొన్నారు.

## నేడు దేవరకద్రకు ఎమ్మెల్యే రాక

**దేవరకద్ర, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** నేడు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దేవరకద్ర మున్సిపాలిటీకి రానున్నారని దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఉదయం 9 గంటలకు రైతులకు సంబంధించిన వ్యవసాయ పనిముట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని దేవరకద్ర మండల అధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బీసీ,ఎస్సీ, మైనార్టీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి కోరారు.

## మొల్గరలో మహిళా సమాఖ్య భవనానికి భూమిపూజ

**భూత్పూర్,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం పాత మొల్గర గ్రామంలో మహిళా సమాఖ్య నూతన భవన నిర్మాణానికి దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) మంగళవారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరుల్ని చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీ కాంగ్రెస్‌కే పట్టం కట్టారన్నారు.

## నేడు 4 గంటల విద్యుత్ అంతరాయం

**నారాయణపేట, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** నారాయణపేట మండలంలోని సింగారం ఉప విద్యుత్ కేంద్రంలో నూతన ఫీడర్ ఏర్పాటు పనులు చేపడుతున్న నేపథ్యంలో సింగారం, శేర్నపల్లి గ్రామాల్లో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనుంది. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడుతుందని ఏఈ సాయినాథ్ రెడ్డి తెలిపారు. నిర్వహణ పనులు సక్రమంగా పూర్తి చేసేందుకు ఈ తాత్కాలిక అంతరాయం అవసరమని ఆయన పేర్కొన్నారు.కావున సంబంధిత గ్రామాల విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

## సిపిఎం పార్టీ కౌన్సిలర్‌కు సన్మానం

**వనపర్తి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** వనపర్తి 18 వ వార్డు సిపిఎం పార్టీ కౌన్సిలర్ గా విజయం సాధించిన గంధం మదన్ ను భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి శాలువతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్ల రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్, జిల్లా ఉపాధ్యక్షులు కే. వెంకటయ్య, డి.కురుమన్న, సహకార కార్యదర్శి రాబర్ట్, సి.పుల్లన్న, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అన్న దుకాణానికి చెల్లెలు నిప్పు!

◆ నిందితురాలపై కేసు నమోదు, రిమాండ్‌కు తరలింపు


దుకాణం నుంచి ఎగసిపడుతున్న మంటలు

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ఆస్తి తగాదాల కారణంగా తన సొంత అన్న షాప్‌ను చెల్లెలు నిప్పు పెట్టిన ఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ఓబుల్ రెడ్డి వివరాలు ప్రకారం మండల కేంద్రానికి చెందిన భోగం శేఖర్ బస్టాండ్ కూడలిలో జనరల్ దుకాణాన్ని నడుపుతున్నాడు. ఈయనకు స్వంత చెల్లెలైన కృష్ణమ్మల మధ్య ఆస్తి తగాదాలు ఉన్నాయి. సోమవారం రోజున అన్నాచెల్లెళ్ల మధ్య ఆస్తి వివాదంపై గొడవలు జరగడంతో ఈ రాత్రివరకు నీ దుకాణాన్ని తగలబెడ తానని చెప్పి చెల్లెలు వెళ్లిపోగా అర్ధరాత్రి దుకాణంపై పెట్రోల్ పోసి తగల బెట్టడంతో ఒక్కసారిగా మంటలు రావడంతో చుట్టుపక్కల వాళ్ళు నిద్రలేచి చూడగా దుకాణం నుంచి మంటలు రావడంపై మాకు సమాచారం రావడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వెంటనే ఘటన స్థలికి చేరుకొని ఫైర్ ఇంజన్ రప్పించి మంటలను ఆర్పి వేయడం జరిగిందన్నారు.కృష్ణమ్మ దుకాణాన్ని దగ్ధం చేస్తుండగా సీసీ కెమెరాలు రికార్డు అయిందన్నారు. దుకాణం దగ్ధంపై భోగం శేఖర్ భార్య భోగం కవిత ఫిర్యాదు చేయడంతో నిందితురాలు పులి పాటి కృష్ణమ్మపై కేసు నమోదు చేసిరిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. దుకాణం దగ్ధంతో సుమారు 50 వేల అస్తి నష్టం జరిగిందని ఆయన తెలిపారు.

## మద్దిమడుగు ఆంజనేయస్వామిని దర్శించుకున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్


ఆలయ హోమ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్, కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ మద్దిమడుగు పర్యటనకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్ హాజరు కావడంతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. మద్దిమడుగు గ్రామంలోని పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. దేవాలయంలో ముందుగా వినాయకుడును దర్శించుకుని, గజస్తంభం వద్ద నమస్కరించారు.అనంతరం ప్రధానఆలయంలో ఆంజనేయుడును దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య శాస్త్రీ ఆలయ చరిత్ర,విశిష్టతను వివరించారు. అనంతరం ఆలయంలోని శివలింగాన్ని దర్శించుకున్నారు. వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వాదాలు ప్రసాదించారు.

## పెద్దమ్మగుడి నిర్మాణానికి విరాళం

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి17 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండలంలోని వెంకటపురం గ్రామంలో పెద్దమ్మ గుడి నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా ప్రతి కులం నుండి దాతలు ముందుకు రావాలని గ్రామ ప్రజలు కోరడం జరిగింది. వెంకటాపూర్ నాయీ బ్రాహ్మణ సంఘం వారు తమ గ్రామంలో పెద్దమ్మ గుడి నిర్మించడం సంతోషంగా భావిస్తూ తమ వంతుగా ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించుకుని వెంకటాపూర్ గ్రామ పెద్దలు, ప్రజల సమక్షంలో రూ.25వేల 116లు పెద్దమ్మ గుడి నిర్మాణం కొరకు విరాళంగా ఇవ్వడం జరిగింది. గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు నాయి బ్రాహ్మణ సంఘం వారికి అభినందనలు తెలియజేస్తూ పెద్దమ్మ గుడి నిర్మాణం కోసం ఇంకా దాతలు ముందుకు రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురగౌని భారతిఎల్లగౌడ్, మాజీసర్పంచ్ కృష్ణయ్య, మాజీ సర్పంచ్ వరలక్ష్మి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కుమ్మరి నాగన్న, నాయి బ్రాహ్మణ సంఘంసభ్యులు బాలకృష్ణ,తిరుపతయ్య, న్యాయవాది చంద్రశేఖర్, సురేష్, ఆంజనేయులు,రాజు,పాండు,రమేష్,పెద్ద వెంకటేశు, మంగలి కృష్ణయ్య,ఎం. రఘు,గుమ్మడం కృష్ణయ్య, జర్నలిస్టు మెంటే పల్లి శంకర్ నాయుడు, రామసముద్రం అధ్యక్షులు మన్యం,డా. సురేష్, కంసలి ధర్ముడు, కుమ్మరి ధర్మయ్య, కిట్టు,సాయి చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకురుమన్నకొండకు పోటెత్తిన భక్తజనం

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర గుడి ప్రతిరూపంగా కొలవబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మంగళవారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కాలినడకన ఉదయానే స్వామి కొండకు చేరుకున్నారు. కొండ దిగువ నుంచి ప్రధాన మెట్ల మార్గం ద్వారా కొండపైగల స్వామి సన్నిధి వరకు బారులు తీరి శ్రీకురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల గోవింద నామస్మరణతో కురుమతి గిరులు పులకరించింది. భక్తులకు దేవస్థానం వారు ఉచిత అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.

## అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలి

**నారాయణపేట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి ఫలాలు ప్రతి పేట ప్రజలకు అందాలంటే అందరూ సంఘటితంగా ముందుకు రావాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలా లేక కేవలం రాజకీయాలు చేసేవారిని గెలిపించాలా అని ప్రజలను ప్రశ్నించారు. ప్రజల అవసరాలు,పట్టణ మౌలిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతి అంశాన్ని రాజకీయంగా మలుస్తూ ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నాలుజరుగుతున్నాయని,ముఖ్యంగా బీజేపీరాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు పేట పట్టణ అభివృద్ధి కోసం ప్రజలంతా ఒకటిగా నిలబడి, ప్రగతిని కొనసాగించే నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

## జాతీయ స్థాయికి మక్తల్ ఆణిముత్యం

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయిలో జరిగిన అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్లో మక్తల్ విద్యార్థి మణివర్ధన్ తండ్రి ఆంజనేయులు అసమాన క్రీడా ప్రదర్శనతో రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగింది.విద్యార్థి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి కాక అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని జిల్లా క్రీడల అధికారి శెట్టి వెంకటేష్,రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి శ్రీహరి, జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అభినందించారు.

## పాముకాటుతో కాడెద్దు మృతి

**నారాయణపేట, ఫిబ్రవరి 17ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల పరిధిలోని మొగ్దంపూర్ గ్రామంలో పాముకాటుతో కాడెద్దు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది బాధిత రైతు కోట్ల రామచందర్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్ద కాడెద్దులు మేత మేస్తుండగాఒక ఎద్దును పాము కాటేయడంతో కొంతసేపటికి నోటిలో నుండి నురగలు రావడం గమనించామని చెప్పారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తనకు ఎద్దు మృతి చెందడం వల్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తాయని, వ్యవసాయ పనులు కొనసాగించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని విలేకరులతో వాపోయారు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.80 వేల వరకు ఉంటుందని తెలిపారు. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని గ్రామసర్పంచ్ తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై పశుసంవర్ధక శాఖ మరియు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించినట్లు రైతు పేర్కొన్నారు.

## పంటలను కాపాడుకుందాం..

# అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉందాం..!

### వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సూచన


యూరియా చల్లుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి (ఫైల్)

**జడ్చర్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** ఈనెలలో ఉరుములు మెరుపులు వడగళ్లతో కూడిన అకాల వర్షాలు వచ్చే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి నష్టపోకుండా ఉండటానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ఏడాదిలో మొదటి అకాల వర్షాలు ఈనెల 22న రాష్ట్రమంతటా ప్రారంభమైయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ప్రజలను, రైతులను అప్రమత్తం చేసారు. ఫిబ్రవరి 22న ఆదిలాబాద్ నుండి జగిత్యాల, మంచిర్యాల మీదుగా ములుగు వరకు ఉత్తర, తూర్పు తాలూకా ప్రాంతాల్లో చెదురుమదురుగా తుఫానులు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. అలాగే ఫిబ్రవరి 23,24 తేదీల్లో హైదరాబాద్, వరంగల్, సిద్దిపేట, ఖమ్మం, కరీంనగర్, సూర్యాపేట, భద్రాచలం వంటి నగరాలు, పట్టణాలతో సహా మొత్తం మధ్య, తూర్పు, దక్షిణ తాలూకాలో చెల్లా చెదురుగా తుఫానులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరించారని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం 2040 మి.మీ వరకూ భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం కూడా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అకాల వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రైతులు తాము ఆరుగాలం కష్టించి పండించిన పంటలు నష్టపోకుండా చూసుకోవాలని హితవు చెప్పారు. తమ వ్యవసాయోత్పత్తులను కల్లాల్లో పెట్టుకున్న రైతులు అవి తడిచిపోకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను సమకూర్చుకోవాలని సూచించారు.ప్రస్తుతం వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల్లో ఏవైనా మార్పులు ఉంటే వాటిని గురించి ఫిబ్రవరి 20న ప్రకటిస్తారని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని అనిరుధ్‌రెడ్డి కోరారు.

## మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన

◆ కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

◆ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య


మాట్లాడుతున్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలోని బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన,రవాణా వ్యవస్థ విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ,మహారాష్ట్ర, గుజరాత్‌లో దాదాపు రూ.11 వేల కోట్ల విలువైన పలు రహదారులు ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిదన్నారు.ఇందులో భాగంగా మన తెలంగాణలోని హైదరాబాద్ నుండి పనాజీ ఎకనామిక్ కారిడార్ లో భాగమైన గుడెబల్లూరు నుండి మహబూబ్‌నగర్ మధ్య 3,175 కోట్ల రూపాయలతో జాతీయ రహదారి 167 విస్తరణకు ఆమోదముద్ర తెలిపిందని అన్నారు. దాదాపు 80 కిలోమీటర్ల ఈ రహదారిని 3175 కోట్ల వ్యయంతో నాలుగు వరసల రహదారిగా విస్తరించనున్నారని అన్నారు. ఈ రోడ్డు పూర్తయితే రవాణా వ్యవస్థ మెరుగుపడి ఈ ప్రాంతము అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రోడ్లకు నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ వారు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణను మరింత అభివృద్ధి చేయడానికి నరేంద్ర మోడీనాయకత్వంలో కేంద్ర ప్రభుత్వము ముందుంటుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు,420 హామీలను అమలుపరిచేందుకు చొరవ చూపాలని అన్నారు. మక్తల్ మున్సిపాలిటీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం 2019 సంవత్సరం నుంచి 2025 వరకు దాదాపు 8 కోట్ల రూపాయల ను 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఇవ్వడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇంతవరకు ప్రభుత్వం నుండి రావలసిన నిధులు రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బలరాంరెడ్డి, కల్లూరు నాగప్ప, దేవరటి నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి కురువ హనుమంతు,కావలి వెంకటేష్, కౌన్సిలర్ టప్ప కృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్ నగేష్, కావలి సత్యనారాయణ, అంజన్‌కుమార్, ఆంజనేయులు, బ్యాటరీ రాజు, హనుమంతు, కథలప్ప, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీమల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలు


బండారు చల్లుకుంటున్న భక్తులు

**దేవరకద్ర, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం వెంకటయపల్లి గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన గొలుసు తెంపుడు కార్యక్రమం మంగళవారం రోజు అత్యంత వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా మల్లన్న స్వామి భక్తులు మాట్లాడుతూ కర్ణాటకలో ఉన్న మైలారం మల్లన్న స్వామి ప్రతిరూపమే వెంకటాయపల్లిలో ఉన్న మల్లన్న స్వామి అని అన్నారు.ప్రతి సంవత్సరం మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలను కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ జాతరకు జిల్లా నలుమూలల నుండి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.గొలుసు తెంపుడు కార్యక్రమము అనంతరం భక్తులకు పరమేష్ స్వామి కుటుంబ సభ్యులు అన్నదానం చేయడం జరిగింది.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మల్లన్న స్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.గ్రామానికి చెందిన ఎన్నారై బంగారి మల్లేష్ దేవాలయం పునర్నిర్మాణం కోసం రూ.50 వేల విరాళం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ రామాంజనేయులు,ఉపసర్పంచ్ మోహన్, దేవాలయల కమిటీ చైర్మన్ నర్సింహా సాగర్,మాజీ ఎంపీపీ భారతమ్మ, మాజీ సర్పంచ్ ఆంజనేయులు,జంగం శేఖర్,గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడు శివ,రాష్ట్ర,జిల్లా,మండల కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం

### ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డా. శ్రీనివాసులు

**కొల్లాపూర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** కొల్లాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ప్రభుత్వ వైద్య సేవల రంగంలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ, మొదటిసారిగా అందుబాటులోకి వచ్చిన ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డా. శ్రీనివాసులు తన ఉదారతతో రోగుల మనసు నిండా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. మంగళవారం చెవి, ముక్కు, గొంతు నొప్పితో బాధపడుతున్న వారికి కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేశారు.సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యాధునిక ఈఎన్‌టీ పరికరాల కొరత ఉంటుంది. దీనిని గమనించిన డా. శ్రీనివాసులు, రోగులు వైద్యం కోసం సుదూర ప్రాంతాలైన కర్నూలు లేదా హైదరాబాద్‌కు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో,లక్షల రూపాయల విలువచేసే తన సొంత ఎండోస్కోపీ సక్షన్ మిషన్లను ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రభుత్వ వసతుల కోసం వేచి చూడకుండా, మానవతా దృక్పథంతో తన సొంత పరికరాలను వాడుతూ రోగులకు నాణ్యమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొల్లాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు గతంలో చెవి, ముక్కు, గొంతు సమస్యల కోసం అధునాతన ఎండోస్కోపీ ద్వారా రోగ నిర్ధారణ, సక్షన్ ద్వారా క్లీనింగ్ వంటి సేవలు అందుతుండటంతో నిరుపేద రోగులకు పెద్ద ఊరట లభిస్తుంది. ఒక ప్రభుత్వ అధికారి అయి ఉండి, బాధ్యతకు మించి రోగుల క్షేమం కోసం తన వ్యక్తిగత పరికరాలను వినియోగిస్తున్న డాక్టర్ శ్రీనివాసులును కొల్లాపూర్ ప్రజలు మరియు సామాజిక కార్యకర్తలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. డాక్టర్ అంటే కేవలం మందులు ఇచ్చేవాడు మాత్రమే కాదు, రోగి కష్టాన్ని గుర్తించేవాడు అని ఆయన నిరూపిస్తున్నారని స్థానికులు కొనియాడుతున్నారు.

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించుకుంటున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** ఉద్యమ నాయకుడు, రైతు బాంధవుడు, కారణ జన్ముడు, రైతు పక్షపాతి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అమరణ నిరాహార దీక్ష చేసి ఢిల్లీ పీఠాన్ని కదిలించి మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర రైతు బాంధవుడు, బంగారు తెలంగాణ కోసం పోరాడుతున్న అవిశ్రాంత శ్రామికుడు మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను కల్వకుర్తి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్,పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కౌన్సిలర్ బావండ్ల మధు,షాహిద్,రాము,మాజీ వైస్ఎంపిపి గోవర్దన్, యంగంపల్లి సర్పంచ్ యాదగిరిరెడ్డి, మరియు పట్టణ మండల సంబంధించిన వివిధ మాజీకౌన్సిలర్లు,సర్పంచ్లు,మాజీ సర్పంచ్లు,వార్డు సభ్యులు, కార్యకర్తల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**భూత్పూర్‌లో:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భూత్పూర్ మండల అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు నాయకులు భూత్పూర్ మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్ గడ్డం ప్రేమ్‌కుమార్,సత్తూర్ నారాయణగౌడ్,టి మురళీధర్‌గౌడ్,మనెమోని సత్యనారాయణ,మొహ్మద్ సాధిక్,తూము శ్రీనివాస్‌రెడ్డి,మేకల సత్యనారాయణ,రాములరాథోడ్,సత్తూర్అశోక్‌గౌడ్,గడ్డం రాములు, సత్తూర్ సురేష్‌గౌడ్,గొడుగు వెంకటరాజు,ఆకుల వెంకటయ్య,సత్తూర్ రాకేష్‌గౌడ్, గడ్డం బీమస్వామి,మొహ్మద్ ఖదీర్,సత్తూర్ తిరుపతయ్యాగౌడ్,మొహ్మద్ షాకీర్,మాల విఠల్‌దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**దామరగిద్దలో:** దామరగిద్ద మండల కేంద్రాలలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా వేడుకలునిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ, కేక్‌కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుభాష్, కార్యదర్శి చంద్రకాంత్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ నర్సప్ప, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లావణ్య రాములు, బసంత్‌రాజు, కిషన్‌రావు, మల్లేష్ మాణిక్యప్ప, శ్రీనివాస్‌శెట్టి,నరేష్ కుమార్‌గౌడ్,అంజిపుట్టి,రాజు వెంకటేష్, హనుమంతు, కృష్ణయ్య, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్యాంకులు లక్ష్యాలు చేరాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

రూ.2 లక్షల వరకు భద్రత లభిస్తుందని పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాలు లేనివారు జీరో ఖాతాలు తెరవాలని సూచించారు. వ్యవసాయం, ఎంఎస ఎంఈ, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎన్ఆర్ఎల్ఎమ్, పీఎంఈజీపీ పథకాల కింద రుణాలు వేగంగా మంజూరు చేయాలని బ్యాంకులకు సూచించారు 2026-27 ఆర్థిక సంవత్సరానికి నాబార్డ్ రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ప్రకారం జిల్లాకు రూ.4101.82 కోట్ల అంచనాలు సిద్ధమయ్యాయని తెలిపారు.అందులో పంట రుణాలు రూ.2482.61కోట్లు, వ్యవసాయ స్థిరమూలధన రుణాలు రూ.816.26 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.67.79 కోట్లు, ఎంఎస్ ఎంఈలకు రూ.325.08 కోట్లు కేటాయించబడినట్లు చెప్పారు ఇదే సందర్భంగా జిల్లా పరిశ్రమల మేనేజర్ టి. రామలింగేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ,(పీఎంఎఫ్ఎంఈ) పథకం ద్వారా ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని బలోపేతం చేయాలని సూచించారు. వ్యక్తిగత యూనిట్లకు ప్రాజెక్టు వ్యయంలో 35 సబ్సిడీతో గరిష్టంగా రూ.10 లక్షల వరకు సహాయం, సమూహ ప్రాజెక్టులకు రూ.3కోట్ల వరకుసబ్సిడీ లభిస్తుందని వివరించారు. కామన్ ఇంక్యుబేషన్ సెంటర్లను వినియోగించుకోవాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పారిశ్రామికవేత్తలను గుర్తించాలని సూచించారు సమావేశంలో ఆర్బీఐ ఎల్డీఓ వి.శ్రీనివాస్, నాబార్డ్ డీడీఎం షణ్ముఖచారి, ఎస్‌బీఐ సిఎం క్రెడిట్ జఫ్ఫార్ మొహిద్దీన్, యూబీఐ సిఎం క్రెడిట్ టి.రాజేష్, ఎల్డీఎం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దిమడుగులో సంతు సేవాలాల్ ఆలయ నిర్మాణం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఎంతైనా ఉందన్నారు. ఆలా వ్యతిరేకిస్తూ పత్రికా ప్రకటనలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ సందర్భంగా టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్‌జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ గిరిజన సోదరుల ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మాణం చేపట్టితే తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు టూరిజంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని మహబూబాబాద్ ఎంపీబలరాం నాయక్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లురవి, జానారెడ్డి తోపాటు పలువురు పెద్దలను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దృష్టి కి తీసుకెళ్ళి మద్దిమడుగు సమీపంలో ప్రవేశిస్తున్న కృష్ణా రివర్ పై బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేయాలని ఆయన కోరారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడుతున్న గిరిజన మంత్రులు, గిరిజన ఎంపీలు, గిరిజన ఎమ్మెల్సీల సహకారం ఈ ప్రాంత వాసుల అభివృద్ధికి తోడ్పాటు అందించిన వారు అవుతున్నారని వారికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ,మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, ఆదివాసులరాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ శాసనమడలి సభ్యులు రాములు నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, ఆర్ అండ్ బి డిఇఇ జలంధర్ రెడ్డి,ఎస్టీ సెల్ కమిషన్ మెంబర్ కిషన్ సింగ్, లింగం నాయక్, గిరిజన ఉద్యోగ సంఘాల సంఘం అసోసియేట్ అధ్యక్షులు సభావట్ బిచ్చ నాయక్, చత్రునాయక్,పదరా మాజీ జెడ్పిటిసి రాంబాబు నాయక్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడుపాల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం,ఉప్పునుంతల మాజీఎంపీపీతిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు లోక్యా నాయక్, లచ్చు నాయక్, బీసీ సెల్ జెఎసి చైర్మన్ కాశన్న యాదవ్, కౌన్సిలర్ గోపిశెట్టి శివ, రంగాపూర్ నిరంజన్ షావలి చైర్మన్ రఫీ, అన్ని గ్రామాల పార్టీ శ్రేణులు, గిరిజన సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ నుంచి పెబ్బేర్‌కు సెటిల్ బస్సు నడిపించాలి

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** టిజిఆర్‌టిసి మేనేజర్‌ను మంగళవారం సాహితి కళావేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ కళ్యాణికారి కాజా టిఆర్ఎస్ నాయకులు కలిసి శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు.శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,కళాశాల,ఆరోగ్య కేంద్రం,వ్యవసాయ కార్యాలయాలు, ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి ఆలయం ఉండడంవల్ల భక్తులకు ప్రజలకు ప్రయాణికులు, రైతులు, చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో శ్రీరంగాపురం నుండి పెబ్బేరు మండలం వరకు ప్రతిరోజు 8 ట్రిప్పుల బస్సు సౌకర్యం ఉండేదని ఇప్పుడు కూడా ఆ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది. మార్చి నుండి జరిగే శ్రీశ్రీ రంగనాయక స్వామి జాతర ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడపాలని శ్రీరంగాపూర్ మండల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఉప సర్పంచ్ కళ్యాణికారి కాజా, సాహితీ కళావేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముడుమాల్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి యం.గోవిందరాజు

**కృష్ణ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** ముడుమాల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు మండల విద్యాధికారి నిజాముద్దీన్‌తో కలిసిఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను, ఉపాధ్యాయులహాజరు,విద్యార్థుల హాజరు, ఎఫ్ఎల్ఎస్ మాక్ టెస్ట్ 1, 2 ఫలితాలు, ఏఐ ఏఎక్స్ఎల్ ల్యాబ్, సీసీ కెమెరాలు, ఆర్వో వాటర్ ప్లాంట్ తరగతి గదులను, పాఠశాల ప్రాంగణం తదితర విషయాలను పరిశీలించి అభినందించారు. ఈ తరం ప్రభుత్వ పాఠశాలలకు ఎంతో ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై.జనార్ధనరెడ్డి, జిల్లా మధ్యాహ్న భోజన ఇంచార్జీ యాదయ్య శెట్టి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, శిరీష, సోఫి తదితరులు పాల్గొన్నారు.

## ఏడో వార్డులో బస్తి బాట

**జడ్చర్ల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో ఏడో వార్డులోని డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణాలకు స్థల పరిశీలన చేశారు. బస్తి బాట కార్యక్రమంలో భాగంగా శివాలయం, గణేష్ నగర్, అబ్దుల్ కలం కాలనీలో విద్యుత్ శాఖ అధికారులు ఎక్కడ స్తంభాలు అవసరం అని స్థానికులతో మాట్లాడి అవసరానికి అనుగుణంగా ప్రతిపాదనలు స్వీకరించారు. త్వరలో ప్రజలకు కరెంటు సమస్య లేకుండా సేవలందిస్తామని ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ తెలియజేశారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి మేలు జరిగే విధంగా నూతన ట్రాన్స్ఫార్మర్ కూడా ప్రతిపాదనలు పంపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత నర్సింలు, కమిషనర్ జి లక్ష్మారెడ్డి కౌన్సిలర్ ఉమాదేవి, ఏఈ ఎలక్ట్రిసిటీ, మున్సిపల్ సిబ్బంది, గుండు వెంకటేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కుమ్మెర జాతర

**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త :** తాడూరు మండలంలోని కుమ్మెర గ్రామంలోని మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.నాలుగు రోజులపాటు జరిగే జాతర ఉత్సవాలకు చుట్టు పక్కల గ్రామాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి బోనాలు మొక్కులు చెల్లించుకున్నారు.బుధవారం బిందెసేవ, ఎల్లుండి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.

